www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
సోమవారం 24 ఫిబ్రవరి 2025
సంపుటి :06 సంచిక : 267 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

# సీఎంగారు... మీలో పౌరుషం చచ్చిపోయిందా

- అవినీతి కేసుల్లో ఆధారాలున్నా కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?
- ఢిల్లీలో కేసీఆర్ కాంగ్రెస్ తో డీల్ చేసుకున్నందుకు చేష్టలుడిగిపోయారా?
- బీజేపీని అణిచివేయడానికి కాంగ్రెస్ తో లోపాయికారీ ఒప్పందం చేసుకుంటారా?
- ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఏకైక పార్టీ బీజేపీయే
- టీచర్లు, నిరుద్యోగులు, రైతుల పక్షాన కొట్లాడి జైలుకు పోయిన చరిత్ర బీజేపీదే
- ఆనాడు నల్లగొండ జిల్లాలో రైతుల వద్దకు వెళితే బీఆర్ఎస్ లుచ్చాలు మమ్ముల్ని చంపాలని చూశారు
- భయపడకుండా తెగించి కొట్లాడిన చరిత్ర బీజేపీ కార్యకర్తలదే
- రేవంత్ రెడ్డిసహా ఏ కాంగ్రెస్ నాయకుడైనా ప్రజా సమస్యపై జైలుకు వెళ్లారా?
- 14 నెలల కాంగ్రెస్ మోసాలకు బుద్ది చెప్పాలంటే బీజేపీని గెలిపించండి
- బీజేపీ కార్యకర్తలు చేస్తున్న పోరాటాలకు బలమివ్వండి
- బీజేపీలో ఒకే గ్రూప్ ఉంది.... మేమంతా నరేంద్రమోదీ గ్రూప్
- చెన్నూరు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు...



**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలో పౌరుషం, చీము నెత్తురు చచ్చిపోయినట్లుందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచిర్యాల జిల్లా చెన్నూరు విచ్చేసిన బండి సంజయ్ మాట్లాడుతూ... "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు.... మీలో పౌరుషం చచ్చిపోయిందా? చీము నెత్తురు లేదా? ఆనాడు మీ బిడ్డ పెళ్లినాడు కేసీఆర్ ప్రభుత్వం అక్రమంగా మిమ్ముల్ని అరెస్ట్ చేయించి జైల్లో వేయించిందన్నవ్ కదా? మిత్తీతో సహా చెల్లిస్తానని చెప్పినవ్ కదా? మరి ఈనాడు మీరే సీఎంగా ఉన్నారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, ఫార్ములా ఈ రేసు స్కాముల్లో కేసీఆర్ కుటుంబ పాత్ర ఉందని, ఆధారాలున్నాయని మీరే స్వయంగా చెప్పారు కదా? 14 నెలలైనా ఎందుకు అరెస్ట్ చేయలేదు? మీలో నిజంగా పౌరుషం చచ్చిపోయిందా? లేక ఢిల్లీలో కేసీఆర్ కాంగ్రెస్ పెద్దలతో డీల్ కుదుర్చుకున్నందున తెలంగాణలో బలపడుతున్న బీజేపీని అణిచివేయడానికి బీఆర్ఎస్ తో కలిసి లోపాయికారీ ఒప్పందం చేసుకుని కేసులు నీరుగారుస్తున్నారా?" అని ప్రశ్నించారు.**

**మంచిర్యాల జిల్లా వెలుతురు ఫిబ్రవరి 23:** చెన్నూరులోని కేతన్ పల్లి ఎమ్మెన్నార్ గార్డెన్ లో మంచిర్యాల జిల్లా బీజేపీ ప్రభారీలతో నిర్వహించిన సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, బీజేపీ బలపర్చిన గ్రాడ్యుయేట్ అభ్యర్థి అంజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి తోపాటు స్థానిక నేతలతో కలిసి బండి సంజయ్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...

కాంగ్రెస్ పాలనలో రైతులు, ఉద్యోగులు, పట్టభద్రులు, టీచర్ల పరిస్థితి. 6 గ్యారంటీలు అమలు చేయలేదు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించలేదు. కాలేజీ యాజమాన్యాలు తమ కాలేజీలు మూసుకునే దుస్థితి ఏర్పడింది. రేపు సీఎం రేవంత్ రెడ్డి మంచిర్యాల జిల్లాకు వస్తున్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతున్నా... అట్లా చేయకుండా సీఎం సభకు హాజరు కాకపోతే మీ అంతు చూస్తామని ఇక్కడి ఎమ్మెల్యేలు బెదిరిస్తుండటం సిగ్గు చేటు. దేశంలో అధికార పార్టీకి అభ్యర్థులు కరువైన పరిస్థితి కాంగ్రెస్ కే దక్కింది. పోటీ చేసే వాళ్లు లేకపోవడంతో బయట నుండి తెచ్చిన వ్యక్తిని గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా నిలబెట్టారు. మిగిలిన రెండు స్థానాలకు అభ్యర్థులే దొరకలేదు. బీఆర్ఎస్ ఏకంగా పోటీ నుండి తప్పుకునే కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేస్తోంది. ఎందుకంటే బీఆర్ఎస్ 6 లో..



## సమాజ సేవకులకు మద్దతివ్వండి

- మంత్రి కిషన్ రెడ్డి

- భాజపా బలపరిచిన అభ్యర్థులను గెలిపించి శాసనమండలికి పంపించాలి
- ఆదిలాబాద్ ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు ఫిబ్రవరి 23:** సమాజంలో మంచి గుర్తింపు పొంది అభివృద్ధికి దోహదపడే సమాజ సేవకులైన పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డి ఉపాధ్యాయ నియోజకవర్గ అభ్యర్థి కొమురయ్యకు మద్దతు ఇచ్చి వారిని గెలిపించాలని మంత్రి కిషన్ రెడ్డి అన్నారు ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు భాజపా బలపరిచిన అభ్యర్థులను గెలిపించి శాసనమండలికి పంపిస్తే సమస్యలపై నిలదీసి 6 లో..

## శ్రీ రామాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు ఫిబ్రవరి 23:** ఆదిలాబాద్ రూరల్ మండలం యాపాల్ గుడ లో నూతనంగా నిర్మించిన శ్రీ రామాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయంలో పూజలు జరిపి వేద పండితుల ఆశీర్వచనాలను స్వీకరించారు. అనంతరం విగ్రహ ప్రతిష్టాపనాను పురస్కరించుకుని చేపట్టిన ఆధ్యాత్మిక కార్యక్రమాల వివరాలను వేద పండితులు వివరించారు.



## హుస్నాబాద్ నియోజకవర్గంలో భారీ మెజారిటీ సాధించాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్

**వెలుతురు, కరీంనగర్ జిల్లా, ఫిబ్రవరి 23:**

హుస్నాబాద్ నియోజకవర్గంలో ఆదివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన నియోజకవర్గంలోని 7 మండలాల అధ్యక్షులు, గ్రామాల అధ్యక్షులు ఇతర ముఖ్య నేతలు పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంను నిర్వహించారు, ఈ సందర్భంగా ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసీసీ కార్యదర్శి పి. విశ్వనాథన్ మాట్లాడుతూ మాట్లాడారు, ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ ,సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, కాంగ్రెస్ పార్టీ నేత బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి , సింగిల్ విండో చైర్మన్ శివయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ లు సుధాకర్ , నిర్మలా 6 లో..

## యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ స్వర్ణ గోపురాన్ని భక్తులకు అంకితం చేసిన రేవంత్ రెడ్డి

**వెలుతురు, యాదాద్రి , ఫిబ్రవరి 23:**

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు 11.54కి మూలా నక్షత్రం, వృషభ లగ్నం, పుష్కర అంశంలో లక్ష్మీనరసింహ స్వామివారికి స్వర్ణ గోపురాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భక్తులకు అంకితం చేశారు ఆలయంలో నేటి నుంచి మహా కుంభాభిషేకం, మహా సంప్రోక్షణ కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన స్వర్ణ గోపురాన్ని రేవంత్ ప్రారంభించారు. ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం దంపతులు పంచకుండాత్మక మహా పూర్ణాహుతిలో పాల్గొన్నారు. అనంతరం వారు అంతరాలయం మాడ వీధుల్లోకి ప్రవేశించి 6 లో..



## విరాట్ అజేయ సెంచరీ.. పాకిస్తాన్‌పై భారత్ ఘన విజయం..

### చాంపియన్స్ నుంచి ఆతిథ్య జట్టు అవుట్..!

**వెలుతురు, హైదరాబాద్ , ఫిబ్రవరి 23:**


పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. విరాట్ కోహ్లీ అజేయంగా సెంచరీతో అజేయంగా నిలిచాడు. విరాట్‌కు ఇది వన్డేల్లో 51వ సెంచరీ కావడం విశేషం. 111 బంతుల్లో 100 పరుగులు చేసి నాటౌట్ నిలిచాడు. ఇక శ్రేయాస్ అయ్యర్ హాఫ్ సెంచరీతో అలరించాడు. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లో రాణించిన టీమిండియా చాంపియన్స్ ట్రోఫీలో రెండో విజయాన్ని నమోదు చేసింది. పాక్ విధించిన లక్ష్యాన్ని టీమిండియా 42.3 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 244 పరుగులు చేసింది. ఐసీసీ టోర్నీలో మరోసారి పాక్‌పై టీమిండియా ఎదురేలేదని నిరూపించింది. ఈ ఓటమితో పాకిస్తాన్ చాంపియన్స్ ట్రోఫీ నుంచి 6 లో..



## ఎనిమిది మంది ఐపీఎస్ అధికారుల బదిలీ !

**వెలుతురు, హైదరాబాద్ , ఫిబ్రవరి 23:**

తెలంగాణలో ఎనిమిది మంది ఐపీఎస్ అధికారులను బదిలీ అయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. హైదరాబాద్ క్రైమ్స్ అదనపు కమిషనర్‌గా విశ్వప్రసాద్, హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా జోయల్ డేవిస్, సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా గజారావు భూపాల్, సీఐడీ ఎస్పీగా నవీన్ కుమార్, గవర్నర్ ఏడీసీగా శ్రీకాంత్, సీఐడీ ఏడీసీగా రామ్‌రెడ్డి, ఇంటలిజెన్స్ ఎస్పీగా శ్రీధర్, హైదరాబాద్ ఎస్పీ డీసీపీగా చైతన్యకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు విడుదల చేశారు.




## బిటీపిఎస్ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి భట్టి



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 23:**

బిటిపిఎస్ అభివృద్ధి పనుల పురోగతిపై రాష్ట్రఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు సలహాలు చేయడం జరిగింది భద్రాద్రి పవర్ ప్లాంటులో నాన్ టెక్నికల్ ఉద్యోగాలకు స్థానికులకు అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు,ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ద్వారా నాన్ టెక్నికల్ ఉద్యోగుల నియామకం జరుగుతుందని భట్టి విక్రమార్క వెల్లడించారు,నిర్దిష్ట గడువులోగా బిటిపిఎస్ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి అయ్యే విధంగా చర్యలను తీసుకోవాలని అధికారులకు భట్టి విక్రమార్క సూచించారు,బొగ్గు బూడిదతో ఇటుకలు తయారీకి స్థానికులకు ప్రోత్సహం కల్పించాలని చెప్పారు, ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర బి టి పి ఎస్ అధికారులు , ఇతర శాఖల అధికారులతో చర్చించారు,

# వరి వేయొద్దంటే... కాంగ్రెస్ కూడా వద్దు

- పుష్కలంగా వర్షాలు పడ్డా పంటలు ఎండబెడుతూ రైతుల పొట్ట కొడతారా?
- పక్క రాష్ట్రాలకు నీళ్లు కట్టబెడుతూ దక్షిణ తెలంగాణను ఎడారి చేస్తున్నారు
- కాళేశ్వరం ను 50 శాతం కేసీఆర్ నాశనం చేస్తే... మిగిలిన 50 శాతం కాంగ్రెస్ భ్రష్టు పట్టిస్తోంది
- కాంగ్రెస్ చేతకానితనంవల్లే పంటలకు నీళ్లు, కరెంట్ ఇవ్వలేని దుస్థితి
- పుష్కలంగా యూరియా ఉన్నా...రైతులకు పంపిణీ చేయడం కాంగ్రెస్ కు చేతకావడం లేదు
- ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల రైతులు అల్లాడుతున్నారు...
- నమ్మి ఓటేస్తే 14 నెలల కాంగ్రెస్ పాలనలో ఏం ఒరిగింది?
- ఉద్యోగులకు 12 లక్షల 75 వేల ఐటీ మినహాయింపు ఇచ్చిన ఘనత మోదీ ప్రభుత్వానిదే
- కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చింది
- మేధావులారా.... బీజేపీని గెలిపించి పోరాటాలకు బలం చేకూర్చండి
- వరంగల్ ఉపాధ్యాయ ఓటర్ల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్




వరంగల్ వెలుతురు ఫిబ్రవరి 23:
తెలంగాణలో వరి పంట వేయొద్దని కాంగ్రెస్ చెప్పడం విడ్డూరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. వర్షాలు పుష్కలంగా పడి నదుల్లో నీళ్లున్నా... కాంగ్రెస్ చేతగానితనంవల్ల ఆ నీళ్లు వాడుకోలేకపోయారని మండిపడ్డారు. క్రిష్ణా నీటిని ఏపీకి కట్టబెట్టడంవల్ల దక్షిణ తెలంగాణ, కాళేశ్వరం ప్రాజెక్టును నాశనం చేయడంవల్ల నీళ్లు లేక ఉత్తర తెలంగాణ ఎడారిగా మారుతోందన్నారు. కాంగ్రెస్ వల్ల నష్టపోతున్న రాష్ట్ర రైతులంతా ... వరి పంట వేయొద్దని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ తమకొద్దు అని నినదిస్తున్నారని చెప్పారు. మేధావులైన గ్రాడ్యుయేట్, టీచర్ ఓటర్లంతా ప్రజలు పడుతున్న బాధలను అర్థం చేసుకుని కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలని కోరారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ వచ్చిన బండి సంజయ్ బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీలో ఉపాధ్యాయ ఓటర్లతో సమావేశమయ్యారు. బీజేపీ బలపర్చిన టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తమ్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గంటా రవి, మాజీ అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ ఎమ్మెల్యేలు ధర్మారావు, కొండేటి శ్రీధర్ తదితరులు హాజరైన ఈ సమావేశంలో బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు అభ్యర్థులు దొరకక పోటీ నుండి తప్పుకుంది. కాంగ్రెస్ కు దొరకక బయటి నుండి అరువు తెచ్చుకున్న వ్యక్తిని పోటీలో నిలిపింది. మరో ఇండిపెండెంట్ అభ్యర్థిని కూడా బరిలో దించింది. ఎవరు గెలిచినా కాంగ్రెస్ లోకి తీసుకుంటారు. కాబట్టి ఓటేసే ముందు టీచర్లు, ఉద్యోగ, పట్టభద్ర ఓటర్లను కోరేదొక్కటే. గ్రాడ్యుయేట్, టీచర్స్, ఎంప్లాయిస్ పక్షాన శాసనమండలిలో గళం విన్పించడంతోపాటు ఆయా సమస్యలపై పోరాడే పార్టీలను మాత్రమే గెలిపించాలని కోరుతున్నా. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ టీచర్ అభ్యర్థిగా పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలి.

ఎండాకాలం ఇంకా స్టార్ట్ కాలేదు. అప్పుడే రెండో పంటకు వరి వేయొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చెబుతోంది. వరి పంట వేయొద్దంటే మరి ఏ పంట వేయాలి? గంజాయి ఏమైనా పండించాలా?... ఏ పంట వేయాలనే దానిపై ప్రణాళిక ఉందా? అదేమీ లేకుండా వరి వేయొద్దంటే ఎట్లా? అట్లయితే కాంగ్రెస్ పార్టీ కూడా రైతులకొద్దు. ఇప్పటికే రైతులు అల్లాడుతున్నరు. పంట వేస్తే చేతికొచ్చేదాకా తిప్పలు పడుతున్నరు. ఇంత టెన్షన్ లో ఉన్న రైతులను వరి పంట వేయొద్దంటే ఎట్లా? నీళ్లు లేవని చెప్పడం బాధేస్తోంది. రాష్ట్రంలో ఈసారి పుష్కలంగా వర్షాలు కురిసినయ్. నదులన్నీ నిండా కళకళలాడినయ్. అట్లాంటప్పుడు సరైన ప్లాన్ తో రెండు పంటలకు నీరివ్వాల్సింది పోయి... నీళ్లు లేవని చెప్పడమేంది? నీళ్లు లేవని చెప్పడం కాంగ్రెస్ చేతగానితనమే. క్రిష్ణా నదిలో పుష్కలంగా నీళ్లుంటే.. అప్పనంగా ఏపీకి కట్టబెట్టిర్రు. ఆనాడు కేసీఆర్, ఇప్పుడు రేవంత్ రెడ్డి ది అదే పనిచేస్తున్నరు. ఇంకా నీళ్లు దోచి పెడుతూనే ఉన్నరు. ఇగ గోదావరి విషయానికొస్తే... కాళేశ్వరం ప్రాజెక్టును 50 శాతం కేసీఆర్ నాశనం చేస్తే... మిగిలిన 50 శాతం కాంగ్రెసోళ్లు చేస్తున్నరు. పంపులతో నీళ్లు తోడే అవకాశం లేకుండా చేశారు. వీళ్లవల్ల అటు దక్షిణ తెలంగాణ, ఇటు ఉత్తర తెలంగాణ నీళ్ళు లేక ఎడారిగా మారుతోంది. ఎండా కాలం రానేలేదు. ఇప్పటికే వేసిన వరి పైరు ఎండిపోయింది. దాదాపు 7 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయింది. ఇగ ఎండాకాలమొస్తే... పరిస్థితి ఎట్లుంటుదో అర్థం కాలేదు...

అటు నీళ్లు ఇవ్వకుండా పంటలు ఎండబెడుతూ, ఇటు వరి వేయొద్దని చెబుతున్న కాంగ్రెస్ సర్కార్ కు బుద్ది చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. రాష్ట్రంలో యూరియా కోసం రైతులు బారులు తీరుతున్నారు. యూరియా అందక ఇబ్బంది పడుతున్నారు. ఇదేందని అడిగితే యూరియా పుష్కలంగా ఉంది సార్ అని అధికారులు చెబుతున్నారు. పుష్కలంగా యూరియా ఉంటే రైతులు క్యూలో నిలబడి, ఆధార్ కార్డులు, చెప్పులు లైన్లో ఉంచుతూ, గంటల తరబడి వేచి చూస్తూ యూరియా స్టాక్ లేదని షాపుల యజమానులు చెబితే వెనుదిరిగి ఎందుకు పోతారు?

ఫీజు రీయంబర్స్ మెంట్ అందక కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు గోస పడుతున్నరు. చిన్న చిన్న కాలేజీలు అడుక్కునే పరిస్థితి ఉంది. అప్పులు చేసి విద్యా సంస్థలు నడిపే దుస్తితి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీజు రీయంబర్స్ మెంట్ మొత్తాన్ని చెల్లిస్తామని చెప్పిన నాయకులు... అదికారంలోకి రాగానే హామీలకు గాలికొదిలేస్తున్నరు. 15 శాతం కమీషన్ ఇస్తే... ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు ఇస్తామని కొందరు కాంగ్రెస్ నేతలు చెప్పడం సిగ్గు చేటు...

ప్రజల కోసం కొట్లాడింది బీజేపీ. లాఠీదెబ్బలు తిన్నది బీజేపీ. రక్తం చిందించి కాళ్లు చేతులు విరగ్గొట్టుకుంది బీజేపీ. ప్రజల కోసం పోరాడిన బీజేపీని కాదని, ఏనాడూ ఒక్క ఉద్యమం కూడా చేయని కాంగ్రెస్ కు ఓటేయడం వల్ల ఏం ఒరిగిందో ప్రజలు ఆలోచించాలి. కాంగ్రెస్ మోసాలతో అల్లాడుతున్న ప్రజల బాధలను, బీజేపీ కార్యకర్తల పోరాటాలను ఒక్కసారి గుర్తు చేసుకోండి. ఆసరా పెన్షన్ల పెంపు లేదు. రైతు భరోసా లేదు. రుణమాఫీ అరకొరే చేశారు. 2 లక్షల ఉద్యోగాల భర్తీ లేదు. టీచర్ల సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నయ్. విద్యా వ్యవస్థ అస్తవ్యస్తమైంది. చాక్ పీసులు కొనడానికి కూడా డబ్బుల్లేవ్. ఆఖరిరి ఉద్యోగులు రిటైర్డ్ అయితే బెన్ ఫిట్స్ ఇవ్వకుండా వేధిస్తోంది. గతేడాది 8 వేల మంది రిటైర్డ్ అయ్యారు. ఈ ఏడాది మరో 10 వేల మంది రిటైర్డ్ కాబోతున్నరు. బెన్ ఫిట్స్ చెల్లించాలంటే 11 వేల కోట్ల రూపాయలు కావాలి. పైసల్లేవంటున్నరు. డబ్బులిచ్చే పరిస్థితి లేక ఉద్యోగుల వయోపరిమితిని 65 ఏళ్లు చేయబోతున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే... ఆయా సమస్యలపై ముందుండి పోరాడే బాధ్యత మేం తీసుకుంటాం...

నేను సూటిగా అడుగుతున్నా. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటేస్తే 14 నెలల పాలనలో మీకు ఏమిచ్చింది? 6 గ్యారంటీలను అమలు చేయలేదు. కొత్త రేషన్ కార్డు లేదు. ఒక్క ఇల్లు ఇయ్యలే. ఒక్క కొత్త పెన్షన్ ఇయ్యలే. ఒక్క సమస్యను పరిష్కరించలేదు.

నరేంద్రమోదీ పాలనలో ఏం లాభం జరిగిందో రోజంతా చెప్పగలం. ఉద్యోగులకు 12 లక్షల 75 వేల రూపాయల వరకు ట్యాక్స్ మినహాయింపు ఇచ్చింది. తెలంగాణలోని లక్షలాది మంది ఉద్యోగులు కేంద్ర నిర్ణయంవల్ల లాభపడుతున్నరు. యూపీఏ పాలనలో ఆర్థిక ప్రగతిలో 11వ స్థానంలో ఉన్న భారత్ ను 5వ స్థానానికి తీసుకొచ్చినం. మరో రెండేళ్లలో 3వ స్థానంలోకి రాబోతోంది. ఇగ రాష్ట్రం విషయానికొస్తే.... ప్రధాన ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషిస్తుంది బీజేపీ మాత్రమే. టీచర్ల పక్షాన, ఉద్యోగులు, నిరుద్యోగుల పక్షాన పోరాటాలు చేసింది బీజేపీ మాత్రమే. 317 జీవోపై పోరాడితే జైలుకు పంపారు. గ్రూప్ 1 పేపర్ లీకేజీపై పోరాడుతుంటే... హిందీ పేపర్ ను లీక్ చేశానంటూ దొంగ కేసు బనాయించి అర్ధరాత్రి అరెస్ట్ చేసి హన్మకొండ తీసుకొచ్చారు. జైలుకు పంపారు. ఉపాధ్యాయుల పక్షాన మేం పోరాడుతుంటే... ఏ ఉపాధ్యాయ సంఘం కనీసం స్పందించలేదు. ఉపాధ్యాయులు కష్టాల్లో ఉంటే స్పందించకపోగా, కనీసం సంఘీభావం తెలపని సంఘాలను ఎందుకు నమ్మి ఓటేయాలి? పైరవీలకే పరిమితమయ్యే నాయకులను నమ్మి ఇంకా మోసపోతారా? ఆలోచించండి.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోతున్నామని కాంగ్రెస్ కు తెలిసిపోయింది. ఏ సర్వే చూసినా విజయం బీజేపీదేనని తేల్చడంతో ఖంగుతిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తానే స్వయంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో దిగి పైసలు పంచేందుకు సిద్ధమైండు. రేవంత్ కాదు కదా... రాహుల్ గాంధీ వచ్చి ప్రచారం చేసినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచే పరిస్థితి లేదు. బీజేపీ విజయం ఖాయమైంది.



## హర హర మహాదేవ శంభో శంకర

- రామప్ప దేవాలయా సందర్శన: మంత్రి సీతక్క





(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, బ్యూరో, ఫిబ్రవరి 23:
రాబోయే శివరాత్రి సందర్భంగా వేడుకలకు ఏర్పాట్లు చేపట్టవలసిన కార్యక్రమాల పై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు,భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లుపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు,రుద్రేశ్వరుడి ఆశీస్సులతో భక్తులందరికీ శుభం కలగాలని ఆకాంక్షిస్తున్నాను. శివరాత్రి రోజున మహాశివుడి ప్రత్యేక పూజల ను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు,

## కులగణన సర్వే చేపట్టడంలో కాంగ్రెస్ విఫలం

- తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశరథ్

వెలుతురు, హైదరాబాద్ 23 ఫిబ్రవరి :



తెలంగాణలో కులగణన సర్వే చేపట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదని తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశరథ్ అన్నారు. కాచిగూడలో ఆయన మాట్లాడారు. 6గ్యారెంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభు త్వం వాటిని అమలు చేయడంలో ప్రజలను మోసం చేసిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణన తప్పుల తడక అని తేలిందన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే పేరుతో నిర్వ హించిన ఈప్రహసనంలో బీసీల జనాభాను తక్కువగా చూపిం చిందని ఆరోపించారు. మండల్ కమిషన్ అంచనాల ప్రకారం దేశంలో బీసీల జనాభా 52 శాతం ఏ రాష్ట్రంలో చూసినా బీసీల జనాభా 50 శాతం కంటే తక్కువ ఉండదు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో మాత్రం బీసీల జనాభా 46 శాతమని ప్రభు త్వం ప్రకటించిన లెక్కలు వాస్తవా నికి చాలా దూరంగా ఉన్నాయని అన్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభు త్వం నిర్వహించిన సమగ్ర సర్వేలో బీసీల జనాభా 51 శాతంగా తేలిం ది, పదేండ్లలో బలహీనవర్గాల జనాభా కోటి 85 లక్షల నుంచి కోటి 64 లక్షలకు తగ్గింది, రాష్ట్ర జ నాభా పెరిగినప్పుడు అదే నిష్పత్తి లో బీసీ ల జనాభా పెరగాలి కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సర్వే మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్న దని స్పష్టం చేశారు. మళ్లీ కులగణ న పేరుతో రెండవ సారి సర్వే చేయ డం విడ్డూరంగా ఉందన్నారు. స్థాని క సంస్థల ఎన్నికల దృష్టిలో ఉంచు కొని మరోసారి మోసం చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని అది తెలంగాణ ప్రజలు గమనించా లని ఆయన పేర్కొన్నారు.

## నూతన రోడ్డు మార్గాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే రంగారెడ్డి



వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 23:
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని ఆదిబట్ల మున్సిపాలిటీ–చింతపల్లి గూడ చౌరస్తా లో– కన్స్ ట్రక్షన్ అఫ్ రూరల్ రోడ్స్ (CRR) ఫండ్స్ కింద 11 –07 కిలోమీటర్లు,రూ 10 కోట్ల 50 లక్షల వ్యయం తో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి రోడ్డు పనులు త్వరగా ప్రారంభం కావాలని కాంట్రాక్టర్ కు ఆదేశాలను ఎమ్మెల్యే రంగారెడ్డి ఇచ్చారు , రెండు నెలల్లో రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించగా ఆదివారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని ఆయన స్వగృహంలో కలిశారు, ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ రాష్ట నాయకులు ఉక్కుల అశోక్ ఆధ్వర్యములో ఏమ్ ఎల్ ఏ రంగారెడ్డి ని చింతపల్లి గూడ, మాల్యెట్టిగూడ, రాందాస్ పల్లి గ్రామాల ప్రజలు కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ,ఈ కార్యక్రమం లో రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల ,మున్సిపల్ నాయకులు అధికారులు మరియు మున్సిపాలిటీ అధికారులు మరియు సిబ్బంది తో పాటు నాయకులు జోగు శేఖర్ , వాడల రాజు, జోగు నర్సింహ, చెరుకూరి భిక్షపతి, పి ఏ సి ఎస్ డైరెక్టర్ గుర్రం సుధాకర్ రెడ్డి, అక్కల మల్లారెడ్డి, శేరి రమేష్, ఉడుతల రవి, జోగు సుధాకర్, జోగు వినయ్, జోగు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

## ఇబ్రహీంపట్నం లో బస్తీ దవాఖానా ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి



వెలుతురు, రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 23:
ఇబ్రహీంపట్నం నియోజక కేంద్రంతో పాటుగా ఖానాపూర్ గ్రామంలో బస్తీ దవాఖానాలను ఇబ్రహీంపట్నం శాసనసభ్యుడు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బస్తీ దవాఖానను ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా పనిచేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను కోరారు , పేద ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయటానికే బస్తీ దవాఖానలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు,బస్తీ దావఖానాలలో ప్రజలకు వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని పేద ప్రజలకు మెరుగైన సేవలాందించాల న్నారు. ప్రజలందరూ బస్తీ దావఖనను ఊయోగించుకోని ఆరోగ్యం గా ఉండాలని ఏమ్మెల్యే రంగారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య, విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్నదని పేర్కొంటూ రాష్ట్ర ప్రజలకు వైద్యం, విద్యా అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు,





## కొత్తపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ కార్యక్రమలో పాల్గొన్న కామ్య మల్లేష్

వెలుతురు, రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 23:
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లో నిర్వహించినపలు కార్యక్రమాలలో భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కామ్య మల్లేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలయంలో "శ్రీ సీతారామలక్ష్మణ సమేత శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి, గణపతి, దుర్గా, కాశీ రామలింగేశ్వర స్వామి, జీవద్వజ నవగ్రహ దేవత యాగ ప్రతిష్టమహొూత్సవ కార్యక్రమం లో క్యామ మల్లేష్ పాల్గొన్నారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ ప్రతినిధులు ఉన్నారు,

# ముర్రారిపల్లి ఇళ్లకు వెంటనే వసతులు కల్పించాలని సిపిఐ ఎం డిమాండ్

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 23:**
శామీర్ పేట్ మండలం మురారిపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలను పరిష్కరించాలని ఆదివారం నాడు సిపిఐ ఎం నగర కార్యాలయంలో సదస్సు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్ మాట్లాడుతూ కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు నిర్మించి వసతులు కల్పించకుండా నిర్లక్ష్యం చేశారాని, గత ప్రభుత్వం లాగా రేవంత్ రెడ్డి కూడా నిర్లక్ష్యం చేయకుండా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు వసతులు కల్పించాలని కోరారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు పూర్తయిన నేటి వరకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు కనీస వసతులు కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా మురారిపల్లి డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు కనీస వసతులు అయినా కరెంట్ మీటర్లు, లిఫ్ట్ వసతి, డ్రైనేజీ వసతి అలాగే మంచినీరు తదితర వసతులు కల్పించాలని లేనిపక్షంలో ఈ సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే సీఎం క్యాంప్ ఆఫీస్ ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ముషీరాబాద్ జోన్ కార్యదర్శి రాపర్తి వెంకటేష్, కృష్ణ స్వామి, ఎచసీఎఫ్ నాయకులు విజయకుమార్ లబ్ధిదారులు శంకర్, బి సుజాత, యాదమ్మ, అనీఫా బేగం, శ్రీనివాస్,రాజేశ్వరి, పల్లవి, అనిత, ఎం లక్ష్మీ , కే శ్రీదేవి, వరలక్ష్మి, జయలలిత తదితరులు పాల్గొన్నారు.





# కోహెడ లో నిర్మించబోయే నూతన మార్కెట్ కి త్వరలోనే పరిపాలన అనుమతులు మంజూరు

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 23:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయిస్తాం.ఆసియా ఖండంలోనే అధునాతన సమీకృత మార్కెట్ గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ కె సురేంద్రమోహన్ (ఐఏఎస్)వెల్లడించారు, ఆదివారం ప్రభుత్వ ఆదేశాలతో కోహెడ లో నిర్మించబోయే నూతన మార్కెట్ ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించిన డైరెక్టర్ సురేంద్రమోహన్ అనంతరం బాటసింగారంలో కొనసాగుతున్న పండ్ల మార్కెట్ క్రయవిక్రయాలను పరిశీలించిన డైరెక్టర్ సురేంద్రమోహన్ ఈ సందర్భంగా పాలకవర్గం సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు,





కోహెడ ప్రాంతంలో నిర్మించబోయే సమీకృత మార్కెట్ ను ఆదివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ నూతన డైరెక్టర్ గా నియమితులైన కే సురేంద్రమోహన్(ఐఏఎస్) గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి మరియు పాలకవర్గం సంబంధిత అధికారులతో కలిసి మార్కెట్ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించడం జరిగింది.డీపీఆర్ ప్లాన్ ప్రకారం ఎక్కడ ఎలాంటి కట్టడాలు నిర్మించాలో అ ప్రాంతాన్ని పరిశీలించారు,అనంతరం బాటసింగారంలో నడుస్తున్న పండ్ల మార్కెట్ ప్రాంతాన్ని పాలకవర్గం అధికారులతో కలిసి అక్కడ చేపడుతున్న క్రయవిక్రయాలను దగ్గరుండి పరిశీలించడం జరిగింది.ఏయే ప్రాంతాల నుండి ఎలాంటి దిగుమతులు వస్తున్నాయో ఇక్కడ నుండి ఇతర ప్రాంతాలకు ఎలాంటి ఎగుమతులు జరుగుతున్నాయో స్వయంగా వర్తకులను అడిగి తెలుసుకోవడం జరిగింది.అదేవిధంగా మార్కెట్లోకి వచ్చే రైతులను వినియోగదారులను కలుసుకొని వారు ఎదుర్కొనే సమస్యలను వినడం జరిగింది. అనంతరం గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం మరియు అధికారులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ కె సురేంద్ర మోహన్(ఐఏఎస్)మాట్లాడుతూ ఆసియా ఖండంలోని అత్యున్నత స్థాయి సమీకృత మార్కెట్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉన్నదని.త్వరలో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు లతో సమీక్ష సమావేశం నిర్వహించి కోహెడ మార్కెట్ కి పరిపాలన అనుమతులు మంజూరు చేస్తామని కొద్దిరోజుల్లోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం కూడా జరిపిస్తామని తెలియజేశారు. కోహెడ మార్కెట్లో పండ్లు..పాల ఉత్పత్తులు..డ్రై ఫ్రూట్స్.. మాంసాహార ఉత్పత్తులు.. పూలు వంటి ఉత్పత్తులకు అవకాశం ఉందన్నారు..దాదాపు 200 ఎకరాలలో 2900 వందల కోట్లతో ఇట్టి ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. ఇక్కడ మార్కెట్ కి విచ్చేసే రైతులకు గాని వినియోగదారులకు గాని ఉత్పత్తుల అమ్ముకునే వర్తకులకు గాని ఎలాంటి అసౌకర్యం కలగకుండా అత్యున్నతస్థాయి సదుపాయాలు కల్పించేందుకు అవకాశంఉందన్నారు...ఉత్పత్తులను నిల్వ ఉంచేందుకు అత్యున్నత స్థాయి కోల్డ్ స్టోరేజిలు ఏర్పాటు చేస్తామన్నారు,ప్రస్తుతం నడుస్తున్న బాటసింగారం తాత్కాలిక పండ్ల మార్కెట్లో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని దానిని అధిగమించేందుకు కోహెడ మార్కెట్ ని త్వరలోనే అందుబాటులోకి తెస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తో పాటు.. రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అదనపు సంచాలకులు లక్ష్మణుడు ,జాయింట్ డైరెక్టర్ మల్లేశం ,జిల్లా మార్కెటింగ్ రిజిస్టర్ రియాజ్ ,కోహెడ మార్కెట్ కన్సల్టెంట్ ఉమామహేశ్వర రావు ,వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి ,మార్కెట్ సెక్రటరీ ఎల్ శ్రీనివాస్ ,పాలకవర్గ సభ్యులు..బండి మధుసూదన్ రావు.. రఘుపతిరెడ్డి.. నరసింహ...జైపాల్ రెడ్డి...మచ్చేందర్ రెడ్డి.. .గణేష్ నాయక్.. వెంకటేశం గుప్తా.. .ఇబ్రహీం తోపాటు సిబ్బంది హర్ష.రాజ్ కుమార్.శ్రీనివాస్.. విజయ్. మురళి.నయీమ్.శ్రీశైలం.జానమ్మ తది తరులు పాల్గొన్నారు

# మెకానిక్-ఆటో మొబైల్ అసోసియేషన్ సమావేశం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే



**వెలుతురు, వనస్థలి పురం, ఫిబ్రవరి 23:**
వనస్థలిపురం లో టూ వీలర్ మెకానిక్ మరియు ఆటోమొబైల్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం ఆదివారం నాడు జరిగింది, ఈ ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు.గత కొన్ని రోజుల క్రితం నరేష్ అనే వ్యక్తి మరణించడంతో, అసోసియేషన్ సభ్యులంతా కలిసి రెండు లక్షల రూపాయలు ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. దీని లో భాగంగా జరిగిన సమావేశంలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎంఎల్ ఏ సుధీర్ రెడ్డి దృష్టికి పలు సమస్యలను తీసుకువెళ్లారు.అసోసియేషన్ కోసం కొంత స్థలం కేటాయించాల్సిందిగా కోరారు. హెచ్.బి.సి.ఎల్ కంపెనీ సంస్థ బి.ఎస్.6 ట్రైనింగ్ అందజేస్తుందని ప్రకటించారు. అనంతరంఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అసోసియేషన్‌కి స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్, అసోసియేషన్ సభ్యులు అరవింద్ రెడ్డి, మెయిన్, నరేందర్ రెడ్డి, ప్రసాద్, దామోదర్ గౌడ్, అజయ్, నర్సింహా యాదవ్, షేక్ షరీఫ్, హెచ్.బి.సి.ఎల్ కంపెనీ సభ్యులు సురేష్ గోపాల్ గార్లు తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ పురం కాలనీ లో పర్యటించిన కార్పొరేటర్



**వెలుతురు, హయత్ నగర్, ఫిబ్రవరి 23:**
హయత్ నగర్ డివిజన్ లోని సత్యనారాయణ పురం కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు ఆదివారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీ లోనీ పలు విధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని వినతిపత్రం సమర్పించారు, దీంతో కార్పొరేటర్ జీవ న్ రెడ్డి స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని కాలనీవాసులకి హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు రొయ్య భాస్కర్ , కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు యాదగిరి .గోపాల్ ,మహిపాల్ ,వెంకటాచార్యులు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కోర్టు లల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

## - బొడ్డు భిక్ష పతి గౌడ్



**వెలుతురు, హయత్ నగర్, ఫిబ్రవరి 23:**
సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం మేరకు తెలంగాణ వ్యాప్తంగా అన్ని కోర్టులలో అడిషనల్ పీపీ, జీపీ, ఏజీపీ మరియు స్టాండింగ్ కౌన్సిల్ ల నియామకం లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కలిపించాలని హయత్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు బిక్షపతి గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు, అలాగే తెలంగాణ లోని అన్ని కోర్టులలో సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని అడిషనల్ పీపీ, జీపీ, ఏజీపీ మరియు స్టాండింగ్ కౌన్సిల్ ల నియామకలలో టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ ల సంప్రదింపు లతో 42 శాతం రిజర్వేషన్ ను పాటించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రులను, ఎమ్మెల్యే లను, అన్ని శాఖల అధికారులను కోరినట్లుగా ఎలక్షన్స్ మరియు రాబోయే గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ మరియు మున్సిపల్, కార్పొరేటర్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బిసి రిజర్వేషన్ ల అవష్యాకత ను గుర్తించుకోవాలసినదిగా భిక్షపతి గౌడ్ కోరారు,సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని గౌరవించని పక్షములో సిఎం కి ,కాంగ్రెస్ పార్టీకి చెడు పేరు వస్తుందని కావున కాంగ్రెస్ పార్టీ గాని, సీఎం రేవంత్ రెడ్డి గాని మాటల మనిషి కాదు, చేతల మనిషి అని తెలంగాణ ప్రజలకు తెలియజేయవాల్సిన సమయం వచ్చినందున సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని మంత్రులు, ఎమ్మెల్యే లు, అన్ని శాఖల అధికారులు గౌరవించాలని టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ లను సంప్రదించి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ను కలిపించావాల్సిందిగా టీపీసీసీ లీగల్ సెల్ తరపున కోరినట్లుగా బొడ్డు బిక్షపతి గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు,

# బాలాజీ నగర్ శివ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**వెలుతురు, వనస్థలి పురం, ఫిబ్రవరి 23:**
మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీ లో నూతనంగా నిర్మించిన శివ, ఆంజనేయ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి. నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి ,సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, జగదీష్ యాదవ్,జక్కిడి రఘువీర్ రెడ్డి మరియు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# బడుగు,బలహీన వర్గాలకు ఆదర్శం చత్రపతి శివాజీ

- బహుజన రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య



**మేడిపల్లి వెలుతురు:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 314వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు పాల్గొని అంబేద్కర్ విగ్రహం జ్ఞానమాల సమర్పించి నివాళు లర్పించారు.అదేవిధంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన సేవలను కొనియాడుతూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రాణ త్యాగం చేసే మహా చక్రవర్తి చత్రపతి శివాజీ ఆయన స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాలు బహుజన సామ్రాజ్యం కోసం కృషి చేయాలని నత్తి మైసయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కీసరగుట్ట దేవాలయం డైరెక్టర్ రాపోలు తెలంగాణ రాష్ట్ర భూ సంరక్షణ సమితి అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, కాంగ్రెస్ నాయకులు మందుల సూర్య కిరణ్,రాపోలు శ్రీరాములు,మైసగల జానీ కుమార్,గరుగుల యాకయ్య,ఏ రాజేష్,యేసు రాజు,వై శ్రీనివాస్,టిల్లు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు గోపురం మహా అద్భుతం

## - హరిశంకర్ రెడ్డి

**మేడిపల్లి, వెలుతురు:-**
యాదాద్రి లక్ష్మి నర్సింహస్వామి వారి బంగారు విమాన గోపురం మహా అద్భుతం అని పీర్జాదిగూడ 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి కొనియాడారు.. ఆదివారం బంగారు గోపురం ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా యాదాద్రి లక్ష్మి నర్సింహ స్వామి వారి సన్నిధికి ఆయన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు.. ఈ మేరకు ఆయన స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ మేరకు ఆయన ఆయన మాట్లాడుతూ.. బంగారు గోపురం ఏర్పాటుకు సాయం చేసిన వారిలో తాను ఒకరని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.. తెలంగాణ జాతిపిత బాపు కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మించిన దివ్య మందిరం యాదాద్రి లక్ష్మీ నర్సింహ స్వామి దేవస్థానం అని ఆయన పేర్కొన్నారు.. ఎంతో మంది బీఆర్ఎస్ పార్టీ అభిమానులు బంగారు గోపురానికి విరాళాలు ఇచ్చారని అన్నారు.. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారని వివరించారు ఆయన..





# ఆటలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**మేడిపల్లి, వెలుతురు:-**
టోర్నమెంట్ల వల్ల విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగితుందని సెజ్ ప్రిన్సిపాల్ సీత మహాలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా సెజ్ పాఠశాలలో మాస్టర్ చరణ్ ఆధ్వర్యంలో తైక్వాండో టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు.. ఈ టోర్నమెంట్ కు వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు పెద్దఎత్తున హాజరయ్యి పోటీలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో 10 పాఠశాలకు సంబంధించి 180 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెజ్ పాఠశాల ప్రిన్సిపాల్ సీత మహాలక్ష్మి మాట్లాడుతూ.. ఈ విధమైన కార్యక్రమాల వల్ల పిల్లలకు మనిసిక ఉల్లాసం, శారీరకంగా దృఢత్వం, ఆత్మవిశ్వసం మెరుగు పడుతుందని అన్నారు.. ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా ఏర్పాటు చేసిన తైక్వాండో మాస్టర్ చరణ్ ను ఆమే అభినందించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు సెజ్ పాఠశాల ప్రిన్సిపాల్ సీత మహాలక్ష్మి మెడల్స్ ను అందించారు.. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చైత్ర, ఆక్స్ ఫర్డ్ పాఠశాల ప్రిన్సిపాల్ గీత, తైక్వాండో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సుదీర్, పలువురు తైక్వాండో మాస్టర్లు విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన.. ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట ఫిబ్రవరి 23 ( వెలుతురు )**
నల్లబెల్లి మండలం గుండ్లపహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ కడ్దూరి కట్టయ్య కుమారుడు నాగరాజు హారిక వధూవరులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించి అక్షింతలు వేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపాదకీయం..

## ట్రంప్‌పై నాటో దేశాలు తిరుగుబాటు

అమెరికాలో ట్రంప్ రాకతో? ప్రపంచ రాజకీయాలు ఎప్పుడూ లేనంత ఆసక్తికరంగా మారాయి.ప్రపంచ పెద్దన్నగా అమెరికాలో ట్రంప్ రాక.. అంతర్జాతీయంగా అనూహ్యమైన మార్పులకు కారణం అయ్యింది. ప్రెసిడెంట్ ట్రంప్ టారీఫ్‌ల థ్రెట్ నుండీ.. నాటో సైనిక ఖర్చుల వరకూ యూరప్‌ను ముప్పు తిప్పలు పెట్టడానికి రెడీ అయ్యారు. అసలు ఎన్నికలు గెలవడానికి ముందు నుండే యూరప్‌ను బెదిరించడం మొదలు పెట్టారు ట్రంప్. నాటోకి కేటాయింపులు పెంచని యురోపియన్ దేశాలపై రష్యాను ఉసిగొల్పుతానంటూ వార్నింగ్ ఇచ్చారు. అక్కడ మొదలైన ఈ రెవల్రీ ఇప్పుడు మరింత రాజుకుంది.ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధంలో.. మధ్యవర్తిత్వానికి రెడీ అయిన ట్రంప్.. ఒంటి పోకడతో.. యూరప్ పెత్తనం అవసరంలేదని చెప్పారు. అంతేనా.. అవసరమైతే అభిప్రాయాలు తెలియజేయండి కానీ.. తగుదునమ్మా అని నిర్ణయాలు తీసుకోవద్దూ అంటూ రుబాబు చేశారు ట్రంప్. యూరప్‌తో సంబంధం లేకుండా సౌదీలో రష్యా అధికారులతో మంతనాలు మొదలుపెట్టారు. దీనితో? యురోపియన్ దేశాలు ఈగోపై బాంబ్ వేసినట్లయ్యింది. యూరప్ నాయకుల్లో ఆందోళన పెరిగింది.ఉక్రెయిన్ ఫ్యూచర్ గురించి రష్యాతో చేస్తున్న చర్చలకు అమెరికా తమను ఆహ్వానించకపోవడంతో యూరప్ దేశాలు తీవ్రమైన అసంతృప్తికి గురయ్యారు. దీనికి తోడు? యూరప్‌పై కక్ష్యగట్టిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను "అతి త్వరలో" కలవనున్నానని డొనాల్డ్ ట్రంప్ అనడం.. అదీ, తమ భద్రతా ఆందోళనలను అస్సలు పట్టించుకోకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడంపై యూరప్ నిప్పులు చేరుగుతోంది. అయితే, అమెరికాకు ఎదురెళ్లడానికి యూరప్ ఎలాంటి స్టెప్ తీసుకుంటుంది అనేది ఆసక్తిని రేపుతోంది. ఇప్పటికే, ఒత్తిడిలో ఉన్న యూరప్.. తమ రాజకీయ విభేదాలు, దేశీయ ఆర్థిక ఆందోళనలను పక్కనపెట్టి.. భద్రతా వ్యయాన్ని పెంచుతూ.. ఉక్రెయిన్ భవిష్యత్తుపై ఒకే తాటిపైకి ముందుకు వస్తాయా అన్నది చర్చనీయాంశమయ్యింది.ఉక్రెయిన్‌కు సాయంగా దళాలను పంపడం సాధ్యమేనా అనే సందేహాలు వస్తున్నాయి. ఉక్రెయిన్ వ్యవహారంలో మొదలైన చర్చల టేబుల్‌పై తమను తాము బలవంతంగా ఉంచుకోవడానికి యురోపియన్ యూనియన్ దేశాలు ప్రయత్నిస్తున్నాయా అనిపిస్తోంది. ఇక, డాలర్‌కు ప్రత్యామ్నాయంగా మరో కరెన్సీని తీసుకురాడానికి ప్రయత్నిస్తేనే.. బ్రిక్స్ దేశాలపై గుర్రుమన్న డొనాల్డ్ ట్రంప్.. అలాంటిది, యూరప్.. అమెరికాకు ఎదురెళితే.. ట్రంప్ ఏం చేస్తారో అనే చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో.. వచ్చే నాలుగేళ్లూ.. యూరప్ వర్సెస్ ట్రంప్‌లా ప్రపంచ రాజకీయాలు మారాతాయా అనే డౌట్ వస్తోంది.ఇప్పటి వరకూ అమెరికాను అడ్డం పెట్టుకొని రష్యా దగ్గర కాలర్ ఎగరేస్తున్న యూరప్ దేశాలకు ఈ సందర్భం మరింత క్లిష్టంగా మారింది. అమెరికా అధ్యక్షుణ్ని యూరప్‌కు భాగస్వామి అని ఒప్పించడం అత్యవసరంగా మారింది. దానికి ఒక చిన్న అవకాశం కోసం వేచి చూస్తున్న యూరప్‌కు ట్రంప్ తీరు అడ్డంగా మారింది. అందుకే, పారిస్ సమావేశం ద్వారా ట్రంప్‌ను ఎలా తమ వైపుకు తిప్పుకోవాలా అనే ప్లాన్ చేస్తోంది యూరప్. ఇక, డొనాల్డ్ ట్రంప్ డిమాండ్ చేసిన రెండు ప్రధాన అంశాలపై యూరప్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది.ఉక్రెయిన్ పోరాటంతో సంబంధం లేకుండానే నాటో కూటమి దేశాలు జిడిపిలో రెండు శాతం మొత్తాలను నాటో కోసం ఖర్చు చేయాలని ఎప్పటి నుంచో యూరప్ పైన అమెరికా ఒత్తిడి తెస్తోంది. యూరప్ రక్షణకు అమెరికా ఎందుకు మూల్యం చెల్లించాలని మొదటిసారి అధికారంలో ఉన్నపుడే ట్రంప్ ప్రశ్నించారు. అయితే, రెండోసారి గద్దెనెక్కిన తర్వాత.. ఇప్పుడు కనీసం 5 శాతం నాటోపై కూటమి దేశాలు ఖర్చుచేయాలని అంటున్నారు. అయితే, ఇప్పటి వరకూ నాటో దేశాల రక్షణ ఖర్చును అమెరికా దాదాపు 3.5 శాతం పెడుతుంటే.. రష్యాతో సరిహద్దును పంచుకునే పోలండ్, బాల్టిక్ దేశాలు కూడా తమ సైనిక బలగాలపై రెండు శాతాన్ని మించి ఖర్చు చేస్తున్నాయి.నాటోలో ప్రస్తుతం 32 సభ్యదేశాలు ఉన్నాయి. 1991లో సోవియట్ యూనియన్ పతనానంతరం తూర్పు యూరప్‌లోని అనేక దేశాలు నాటో కూటమిలో చేరాయి. అల్బేనియా, బల్గేరియా, హంగరీ, పోలండ్, చెక్ రిపబ్లిక్, స్లొవేకియా, రొమేనియా, లిథువేనియా, లాత్వియా, ఈస్టోనియా దేశాలు నాటో పంచన చేరాయి. ఇక, ఉక్రెయిన్ మీద రష్యా దండయాత్ర తర్వాత 2022లో స్వీడన్, ఫిన్లాండ్ నాటో సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నాయి. దశాబ్దల తరబడి ఈ రెండు దేశాలు తటస్థంగా ఉన్నాయి. ఇక, రష్యాతో 13 వందల 40 కిలోమీటర్ల పొడవున సరిహద్దు కలిగిన ఫిన్లాండ్ 2023లో నాటోలో చేరింది.ఇక, 2024లో స్వీడన్ కూడా చేరింది. అయితే, స్వీడన్ చేరికను మొదట టర్కీ, హంగరీ వ్యతిరేకించినా చివరకు అంగీకరించాయి. స్వీడన్, ఫిన్లాండ్ చేరడం వల్ల 1990 తర్వాత నాటో భారీ విస్తరించినట్లయ్యింది. ఈ రెండు దేశాల నుంచి మిత్రరాజ్యాల సైన్యానికి మూడు లక్షల మంది సైన్యం జత కలిసినట్టయింది. ఇక, ఉక్రెయిన్, బోస్నియా, హెర్జ్‌గోవ్నియా, జార్జియా కూడా త్వరలో నాటోలో చేరడానికి ఆరాటపడుతున్నాయి.ట్రంప్ ప్రెసిడెంట్‌గా రెండోసారి పదవి చేపట్టిన తర్వాత.. పలు వివాదస్పద వ్యాఖ్యలతో ప్రపంచమంతా తనవైపు చూసేలా చేసుకున్నారు. ముందు, పనామా, మెక్సికో, కెనడాలను యునైటెడ్ స్టేట్స్‌లో చేర్చుకుంటామని చెప్పారు. అంత్య కీలక వ్యూహాత్మక ప్రాంతమైన గ్రీన్ లాండ్‌ను ఆక్రమించుకుంటానని కూడా అన్నారు. అయితే, ప్రస్తుతం ఐరోపా దేశమైన డెన్మార్క్ ఆధీనంలో ఉన్న గ్రీన్ లాండ్‌ను స్వాధీనం చేసుకోవడం అంత సులువైన పని కాదు. ఇప్పుడు.. యూరోపియన్ యూనియన్‌లో భాగమైన డెన్మార్క్, నాటో కూటమిలో సభ్యదేశంగా ఉన్న కెనడాలకు ట్రంప్ అంటే కాలిపోతోంది. కాబట్టి యూరప్‌కు సొంత సైన్యం అవసరమని చాలా మంది అభిప్రాయపడుతున్నారనీ.. ఇప్పుడు ఆ టైం వచ్చిందని జెలెన్స్కీ అన్నారు. యూరప్, అమెరికా మధ్య ఉన్న చిరకాల బంధం ముగింపు దశకు చేరుకుందని, ఈ విషయాన్ని యూరప్ దేశాలు అర్థం చేసుకోవాలని ఇటీవల అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ చేసిన వ్యాఖ్యల్ని జెలన్స్కీ మ్యూనిచ్‌లో జరిగిన భద్రత సదస్సుల్లో గుర్తు చేశారు. ఇక, శిక్షణా విన్యాసాల సాకుతో రష్యా తన మిత్రదేశమైన బెలారస్‌కు సైన్యాన్ని పంపాలని యోచిస్తోందని.. ఇది నాటో దేశాలకు ప్రమాదమని హెచ్చరించారు.అయితే, ఉక్రెయిన్ నాటో కూటమిలో చేరడంలో విఫలమైతే దేశ సైనిక సామర్థ్యాన్ని మరింత పెంచుకోవాల్సి ఉంటుందన్నారు ప్రెసిడెంట్ జెలెన్స్కీ. అమెరికా సైనిక మద్దతు లేకుండా తమ దేశం రష్యాను ఎదుర్కోలేదని ఒప్పుకున్నారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో తమకు ట్రంప్, సైనిక సహాయాన్ని అపివేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని అన్నారు. కాగా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్, జెలెన్ స్కీలతో ఫోన్‌లో మాట్లాడారు., ఉక్రెయిన్ విషయంలో రష్యాతో శాంతి చర్చలకు సిద్ధపడిన ట్రంప్.. యూరప్‌ను రెచ్చగొట్టే విధంగా ఒక పనిచేశారు. శాంతి పరిష్కారంలో భాగంగా ఏ దేశాలు ఉక్రెయిన్‌కు దళాలను మోహరించడానికి సిద్ధంగా ఉంటాయి..? రష్యాపై ఆంక్షలను పెంచడానికి ఏ ప్రభుత్వాలు సిద్ధంగా ఉంటాయి..? వాటిలో ఇప్పటికే ఉన్న వాటిని మరింత కఠినంగా అమలు చేయడం వంటి ఆరు అంశాలపై ప్రశ్నలతో కూడిన ఒక పత్రాన్ని అమెరికా యూరోపియన్ మిత్రదేశాలకు పంపింది. అయితే, నాటోలో అమెరికా రాయబారిగా ఉన్న జూలియాన్ స్మిత్ దీనిపై స్పందిస్తూ.. ఇలాంటి సంక్లిష్టమైన దౌత్య పనికి సాధారణంగా వారాల తరబడి సమావేశాలు జరుగుతాయనీ.. ఇలా ప్రశ్నాపత్రాలు నింపినంత మాత్రాన పరిస్థితిని చక్కదిద్దడం సాధ్యం కాదని అన్నారు.ఇక, పారిస్‌లో యూరప్ నాయకులు ఏది సాధించినా, ఉక్రెయిన్‌పై చర్చల్లో సీటు సాధించకపోతే.. అది యూరప్ సూసైడ్ చేసుకున్నట్లే అనుకోవాలి. ఇప్పుడు యూరప్ ముందున్న దారి? చివరి నిర్ణయం తీసుకోడమే. ముఖ్యంగా, భద్రతా పరంగా ఉక్రెయిన్ నుండి.. లేకపోతే.. యూరప్ నుండే దూరంగా ఉండాలని అమెరికా ప్లాన్ చేస్తే.. యూరప్ కచ్చితంగా తమ రక్షణ కోసం కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. తమ సైన్యాన్ని పెంచుకోవాలి. ఎందుకంటే, అమెరికా అడ్డులేకపోతే? రష్యాను ఆపడం ఎవరి తరం కాదు. దానికి, యూరప్ ఎప్పుడూ అప్రమత్తంగానే ఉండాలి.

## భారతదేశ స్వచ్ఛ భారత్ పితామహుడు సంత్ గాడ్గే మహరాజ్

- జాజుల లింగంగౌడ్

**మిర్యాలగూడ వెలుతురు ఫిబ్రవరి 23:** సంఘ సంస్కర్త, స్వచ్ఛ భారత్ పితామహుడు సంత్ గాడ్గే మహారాజ్ 149వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతు సంత్ గాడ్గే బాబ మహారాష్ట్రలోని సామాన్య కులవృత్తి చేసుకునే రజక కులంలో పుట్టి మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా గ్రామాలలో ప్రజలను చైతన్యం చెస్తూ, పరిశుభ్రత గురించి బోధించేవారు. బోధించడమే కాకుండా ఆయన వెళ్లిన ప్రతి గ్రామంలో ఆ ఊరిలోకి ప్రవేశించగానే తన దగ్గర ఉన్న చీపురుతో మురికి వాడలు శుభ్రం చేసేవారు.భారతదేశ స్వచ్ఛ భారత్



పితామహుడు అనే పేరు ఆయనకు ఉంది.మనుషుల్లో పేదరికం అసమానతలు పోవాలంటే అది చదువు ద్వారానే సాధ్యమని చెప్పి ఊరూరా తిరుగుతూ బిచ్చమెత్తి వచ్చిన డబ్బులతో పాఠశాలలు, వైద్యశాలలు నిర్మించారనీ లింగంగౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, దోనేటి శేఖర్ ,కుమ్మరి కుంట్ల సుధాకర్ ,మహేష్, మదన్ ప్రసాద్ ,రాకేష్ ,గణేష్, నవాజ్, శివ, చింటూ , వెంకటేష్ ,పవన్ ,రమేష్ , నరేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు

## మునుగోడు పట్టణంలో వాకింగ్ చేస్తూ అభివృద్ధి పనులు పరిశీలన..



- రోడ్డు వెడల్పు నిర్మాణ పనులపై పలు సూచనలు
- భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రోడ్డు వెడల్పు నిర్మాణాలు జరగాలి
- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



మునుగోడు వెలుతురు ఫిబ్రవరి 23:



మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో ఉదయం వాకింగ్ చేస్తూ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి టౌన్ పోర్షన్ లో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను క్షుణ్ణంగా పరిశీలించారు... రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశంలో ఎన్ని ఫీట్ల వరకు రోడ్డు వెడల్పు చేస్తున్నారు.. ఈ వెడల్పు భవిష్యత్తు అవసరాలకు పనికొస్తుందా లేదా అనే విషయాలపై ఆరా తీశారు... భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని రోడ్డు వెడల్పు పనుల నిర్మాణం జరగాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు...

## డి హెచ్ పి ఎస్ రాష్ట్ర సమావేశాలు 2025 మార్చి10,11,12 వేములవాడ జయప్రదం చేయండి

- దళితుల బడ్జెట్ ను దారి మళ్లించొద్దు
- సబ్ ప్లాన్ నిధులు సంపూర్ణంగా ఖర్చు చేయాలి.
- డి హెచ్ పి ఎస్ రాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్.

**ఖమ్మం వెలుతురు ఫిబ్రవరి 23:** 2014సం నుండి నేటి వరకు దళిత సంక్షేమానికి కేటాయిస్తున్న బడ్జెట్ కాగితాల్లో అంకెలు పెరుగుతున్నాయి. కానీ పెరిగిన సంకెల్లో గత ప్రభుత్వం సగం కూడా ఖర్చు చేయలేదు. కొత్త ప్రభుత్వం సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా ఖర్చు చేయాలని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. 500 కోట్ల ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. కానీ అవి సంపూర్ణంగా ఖర్చు లేకుండా సగం కూడా ఖర్చుకానీ సంకెలు పెరిగితే దళితులకు ఒరిగేదేమి ఉండదని చెప్పారు.దళితుల మౌలిక ప్రయోజనాల కోసం ప్రతీ పైసా ఖర్చు చేయాలని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర కౌనిల్స్ డిమాండ్ చేసింది.ఆ నిధులు ఖర్చు చేయకుండా దళిత సాధికారత ఎలా సాధ్యం అన్నారు.ప్రత్యేక




నోడల్ అధికారిని నియమించి ప్రత్యేక అభివృద్ధి నిధులు ఖర్చు చేయాలన్నారు ఆ నిధులు ఖర్చు చేయకపోతే దళితుల బడ్జెట్ కాగితాల్లోనే నిధులు కన్పిస్తాయన్నారు దళితుల ఇండ్లు, విద్య, ఉపాధి వైద్యం త్రాగునీరు విద్యుత్ వంటి మౌలిక సమస్యలు ఎలా పరిష్కరిస్తారని చెప్పారు.దళిత సంక్షేమం క్రింద 40శాఖలకు కేటాయిస్తున్న సక్రమంగా ఖర్చు చేయడం లేదన్నారు. దళిత హక్కుల పోరాట సమితి(డి హెచ్ పి ఎస్) రాష్ట్ర సమావేశాలు మార్చి 10 11 12 తేదీల్లో వేములవాడలోజరగనున్నాయి. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డెకరేషన్ పేరుతో దళితులకు అనేకమైనటువంటి హామీలను ఇచ్చింది. ఇచ్చిన హామీల అమలు కొరకు. వేములవాడల సమావేశంలో చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించడం జరుగుతుంది. కేంద్ర బిజెపి ప్రభుత్వం రోజురోజుకు దళిత సంక్షేమ పథకాలు నిధులను తగ్గిస్తూ దళితులు అభివృద్ధికి దూరంగా ఉండే విధంగా కుట్ర చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా కన్వీనర్ డి హెచ్ పి ఎస్ ఎంగల ఆనందరావు, నాయకులు తడికమల్ల యోబు, ఎన్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చౌటుప్పల్ శ్రీ చైతన్య పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

### ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు.

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్, ఫిబ్రవరి 23 :** శ్రీ చైతన్య పాఠశాల వారి ఒకటవ వార్షికోత్సవ సంబరాలు శనివారం చౌటుప్పల్ పట్టణం శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ మండలం ఎంఈఓ శ్రీ ఈ గురువారావు గారు, శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం టి. సతీష్ గారు వేడుకలకు హాజరై మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థలు నూతన విద్యా విధానాలను అనుసరిస్తూ విద్యార్థులు మంచి విద్యను నేర్చుకోవడానికి భవిష్యత్తులో వారి లక్ష్యాలను నెరవేర్చుకోవడానికి తగిన విధమైన ప్రణాళికలను రూపొందిస్తూ ఎప్పటికప్పుడు ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దే దిశగా, సైంటిస్టులకు, ఇంజనీర్లకు, డాక్టర్లకు, మేధావులకు బాటలు వేసిన విద్యాసంస్థ అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు, 100% హాజరైన విద్యార్థులకు బహుమతులను బహుకరించారు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి అంగరంగ వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో



విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం నిర్వహించిన చౌటుప్పల్ శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి శ్వేత బాన్స్ గారు, డీన్ దుర్గాప్రసాద్ గారు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గోపీచంద్ గారు, ప్రైమరీ ఇంచార్జ్ పరమేశ్వరి గారు,మరియు అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు

## తంగడపల్లి టెన్త్ క్లాస్ 2003- 2004 పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఫిబ్రవరి 23 :** చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ దేశగోని వెంకటేష్ కు గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో తన కాలును కోల్పోవడం జరిగింది విషయం తెలుసుకున్న టెన్త్ క్లాస్ 2003- 2004 పూర్వ విద్యార్థులు తమకు తోచిన సహాయం 55,000/- రూపాయలను వెంకటేష్ కు ఆదివారం రోజున అందజేయడం జరిగింది. తోటి విద్యార్థులు మాట్లాడుతూ వెంకటేష్ మాతోపాటు చదువుకున్న రోజుల్లో చాలా హుషారుగా, మంచి మనసుతో, అందరితోటి ఉత్సాహంగా ఉండేవాడు, రోడ్డు ప్రమాదంలో తన కాలునీ కోల్పోవడం చాలా బాధాకరమైన విషయం అని అతని కుటుంబ ఆర్థిక పరిస్థితి గమనించి స్నేహితులు సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చిరంజీవి, లింగస్వామి, మహేందర్ రెడ్డి, రవి సుధాకర్, రవి, నరేష్, రాజశేఖర్, శ్రీశైలం, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మంత్రి సీతక్క పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై సూర్య హెచ్చరికలు



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 23:** రాష్ట్ర మంత్రి డా. ధనసరి సీతక్క పేరును వినియోగిస్తూ అసాంఘిక చర్యలకు పాల్పడితే సహించేది లేదని రాష్ట్ర మంత్రి సీతక్క తనయుడు ధనసరి సూర్య హెచ్చరించారు. ఈమధ్య సోషల్ మీడియా మాధ్యమాలలో మంత్రి దనసరి సీతక్క పేరుని వాడుకుంటూ కొందరు వ్యక్తులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని అలాంటి అపరిచిత వ్యక్తులు తమ పేరును తరచూ వాడుకుంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు,ధనసరి కుటుంబానికి రాష్ట్రంలో లక్షలాది మంది అభిమానులు ఉన్నప్పటికీ అవి ప్రజా సేవలకు మాత్రమే అంకితం కావాలి తప్ప అసాంఘిక కార్యకలాపాలకు వాడితే వాడినట్లు తెలిసిన కఠిన చర్యలు తప్పవని అలాగే మంత్రి సీతక్క పేరు గానీ. తన (సూర్య )పేరు గానీ చెప్పుకొని సెటిల్మెంట్లు జరిపితే కఠిన చర్యలు తప్పవు అంటూ ఆయన హెచ్చరించారు. తమ పేరు వాడుతూ సోషల్ మీడియాలో హల్చల్ చేసే వ్యక్తికి తమకు ఎటువంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. మరోసారి ఇలాంటి ఆగడాలకు పాల్పడుతూ ప్రజల ముందుకు వస్తే తరిమి కొట్టాలని సూర్య తన అభిమానులకు పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్సీగా అంజిరెడ్డి గెలవడం ఖాయం....



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 23:**
కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఉమ్మడి మెదక్ జిల్లాల బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు నాల్కల్ మండలంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లేష్ గంగ్వార్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున పాటీల్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఓంకార్ యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా మల్లికార్జున్ పాటీల్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి గెలవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున పాటీల్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఓంకార్ యాదవ్, సీనియర్ నాయకులు సిద్దాపురం అరుణ్, గోపాల్ రెడ్డి, సంతోష్లుతదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ పట్టణంలో బీజేపీ ఎమ్మెల్సి ఎన్నికల ముమ్మర ప్రచారం



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 23:**
ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి అంజి రెడ్డిని గెలిపించాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని పస్తాపూర్, రంజోల్, అల్లీపూర్ వివిధ ప్రాంతాల్లో జహీరాబాద్ టౌన్ 2 బీజేపీ అధ్యక్షులు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రాడ్యుయేట్ తమ ఓటును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఉమ్మడి మెదక్ జిల్లాల బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అంజిరెడ్డి ఎమ్మెల్సిగా గెలవడం ఖాయమని పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ లీడర్ జ్యోతి పండాల్, రంజోల్ నరేష్, ప్రశాంత్ కుమార్, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

### - అప్పం శ్రవణ్ కుమార్



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 23:**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని బీజేపీ జహీరాబాద్ నాయకుడు అప్పం శ్రావణ్ కుమార్ కోరారు. పట్టణంలోని శాంతినగర్లో పట్టభద్ర, టీచర్స్ ఓట్లర్లను ఆదివారం కలిశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారికి విన్నవించారు. బ్యాలెట్ పేపర్లో వారి సీరియల్ నెంబర్ ఒకటి అని తెలియజేశారు. ప్రజల పక్షాన నిలిచే పార్టీ బీజేపీ మాత్రమేననని భరోసా కల్పించారు. పోలింగ్ ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి 4 గంటల వరకు జరుగుతుందన్నారు. పోలింగ్ బూత్ సమాచారం, ఓటు వేయడం పై ఎటువంటి సందేహాలు ఉన్నా తనను కానీ బీజేపీ శ్రేణులను కానీ సంప్రదించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు , టీచర్స్ తో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదు...

- మైనార్టీ గ్రాడ్యుయేట్స్ , టీచర్స్ కాంగ్రెస్ కు ఓటు వేసే పరిస్థితి లేదు...
- కాంగ్రెస్ సర్కార్ మైనార్టీలను చిన్నచూపు చూస్తుంది...
- మైనార్టీ పట్టభద్రులు , టీచర్స్ బిజెపి వైపు చూస్తున్నారు...
- బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు అఫ్సర్ పాషా




**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 23:**
జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మైనార్టీ పట్టభద్రులు , టీచర్స్ కాంగ్రెస్ కు ఓటు వేసే పరిస్థితి లేదని , మైనార్టీలను చిన్న చూపు చూస్తున్న కాంగ్రెస్ సర్కార్ కు ఈ ఎన్నికల్లో మైనార్టీ పట్టభద్రులు, టీచర్స్ తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు అఫ్సర్ పాషా తెలిపారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అఫ్సర్ పాషా మాట్లాడుతూ పట్టభద్రులు , టీచర్స్ తో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనవడ సాధించలేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రుల , టీచర్స్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అందుకే ఆ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని, నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితిని కొని తెచ్చుకుందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పట్టభద్రుల , టీచర్స్ సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడిచినా నేటికీ జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి విద్య వ్యాపారి అని , నిరుద్యోగుల సమస్యల కోసం ఏనాడు ఆయన మాట్లాడింది , కొట్లాడింది లేదని ఘాటుగా విమర్శించారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని , అందుకే పట్టభద్రులు, టీచర్స్ తమ ఓటుతో ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. పాలన చేతకాకుండా మొద్దు నిద్ర లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేల్కొనే విధంగా చేయాల్సిన బాధ్యత టీచర్స్, పట్టభద్రులపైనే ఉందన్నారు. ప్రధానంగా రిటైర్మెంట్ అయిన ఉద్యోగి బెనిఫిట్స్ ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందుకు సిగ్గుపడాలన్నారు. అందుకే కాంగ్రెస్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిని కూడా నిలబెట్టే లేకపోయిందని ఎద్దేవా చేశారు. కమిషన్ల ప్రభుత్వం రాష్ట్రంలో రాజ్యమేలుతుందని, ప్రజా భవన్ వేదికగా ఈ తంతు జరుగుతుందన్నారు. మైనార్టీలు గుడ్డిగా కాంగ్రెస్ కు ఓటు వేసే రోజులు పోయాయన్నారు. మైనార్టీల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని, మైనార్టీలకు మోడీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి , మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీబ్, జిల్లా అధ్యక్షుడు సమీపరవేజ్, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ మొహమ్మద్ బషీరుద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ తాజ్, సిద్దిక్ షాదాబ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సమీయుల్లా అహ్మద్, కార్యదర్శి సాబీర్, ఉపాధ్యక్షుడు సైద్, ఫయాజ్ చిస్తీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లోనే కొనసాగుతా: కోనప్ప

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 23:**
తాను పార్టీ మారినట్లుగా తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆరోపించారు, ఆదివారం ఆయన రాష్ట్ర ముఖ్య మంత్రిని కలిసి స్పష్టం చేసిన కోనేరు కోనప్ప.తన పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని కోనప్ప ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి వివరణ ఇచ్చారు, అలాగే సీఎం రేవంత్ రెడ్డిని మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తో కలిసి కొనప్ప కలిశారు, ఈ కార్య క్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,



## ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ భారీ మెజార్టీతో గెలవాలి.

- సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి జాగీర్ శ్రీనివాస్ గౌడ్



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 23:**
ఆదివారం రోజున రేణిగుంట గ్రామంలో సాయిబాబా టెంపుల్ లో ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ భారీ మెజార్టీతో గెలవాలని సాయిబాబా వేడుకోవడం జరిగింది, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ నిరుద్యోగ సమస్యపై విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి సంకల్పంతో ప్రైవేట్ ఉద్యోగ సమస్యలు పరిష్కారం కోసం నిరుపేదలైన పిల్లల గురించి చదువుకునే అవకాశం జాబు మేళ క్యాలెండర్ ఉన్నత చదువులు ఖచ్చితమైన ప్రణాళికతో ముందుకు వచ్చిన ప్రసన్నా హరికృష్ణ భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నాం. సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి జాగీర్ శ్రీనివాస్ గౌడ్ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి బుర్ర అంజయ్య గౌడ్

## బర్డ్ ఫ్లూ తో పడిపోయిన చికెన్ అమ్మకాలు.....

- మటన్, చేప లకు మండుతున్న ధరలు.....



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 23**
మంచిర్యాల జిల్లాకు తాకిన బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్, చికెన్ అమ్మకాలు పూర్తిగా నిలిచిపోయాయి. జిల్లా వ్యాప్తంగా చెన్నూర్, లక్షట్ పేట, మందమర్రి, బెల్లంపల్లి, తాండూర్, కాసిపేట, నేన్నెలా పట్టణాలలో నిలిచిపోయిన చికెన్ అమ్మకాలు. మటన్, చేపలకు పెరిగిన అధిక ధరలు మటన్ కిలో 700 రూపాయల కు గానూ 900 రూపాయలు పెంచేశారు. చేపలకు కిలో 150రూపాయలకు గానూ 250 రూపాయలు పెంచేశారు. ధరల పెరుగుదలతో వినియోగదారులు ముక్కున వేలుచుకుంటున్నారు. అసలే ఆదివారం ముక్క లేనిదే బుక్క దిగదు అన్న సాత్రంగా ఉంది ఈరోజు మటన్ చేపల అమ్మకాల తీరు. ధరలు చూస్తే మండిపోతున్నాయి. కిలో తీసుకుని వారు అరకిలతో సరిపెట్టుకుంటున్నారు.



## బంజారా అభ్యున్నతికి సేవాలాల్ సేవలు అమోఘం.

### - బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 23**
బంజారాల అభ్యున్నతికి సంత్ సేవాలాల్ సేవలు అమోఘం అని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. ఆదివారం బెల్లంపల్లి పట్టణంలో బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వినోద్ సేవాలాల్ మహారాజ్, జగదాంబ అమ్మవారిని, మేరమ్మ యాడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. సేవాలాల్ బంజారా సమాజ సాంస్కృతిక, ఆధ్యాత్మిక అభ్యున్నతికి విశేషంగా సేవలను అందించారాని కొనియాడారు. బంజారా సమాజ సమగ్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన ఆదర్శాలు, బోధనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ, బంజారా ప్రతినిధులు, బంజారా నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 23**



బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద ఆదివారం అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా అమ్మఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకుడు అజ్మీరా మోహన్, మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం అన్నదానం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించామని, దాతల కోరిక మేరకు బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరికో ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 316వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నేటి కార్యక్రమం దాసి రమాదేవి జ్ఞాపకార్థం దాసి ఉమాదేవి - సదానందం సహకారంతో అన్నదాన కార్యక్రమము నిర్వహించమన్నారు. యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేశామన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు దాసి ఉమాదేవి - సదానందం, చిప్ప అజయ్, రాజేందర్, మేకల మల్లేష్, చిలుముల మల్లేష్, క్యాతన్ శ్రీనివాస్, అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, చెందుపట్ల లింగమూర్థి, యండి యుసుఫ్, కొలవురి లక్ష్మణ్ పాల్గొన్నారు.



## నేడు మంచిర్యాలకు రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 23**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి, కి మద్దతుగా, ప్రచారం నిర్వహించడానికి గాను, సోమవారం మంచిర్యాల పట్టణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా పార్టీ అధ్యక్షు రాలు, సురేఖ, తెలిపారు. సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు నస్పూర్ పోలీస్ స్టేషన్, ఎదురుగా ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచార సభకు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు.

# సీఎంగారు... మీలో పౌరుషం చచ్చిపోయిందా

(మొదటి పేజీ తరువాయి..)
స్కాంల్లో అరెస్ట్ కాకుండా ఉండేందుకు కాంగ్రెస్ తో లోపాయికారీ ఒప్పందం చేసుకుంది. ఫలితంగా కాళేశ్వరం, ఫాంహౌజ్ డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేసు కేసుల్లో బీఆర్ఎస్ నేతల పాత్ర ఉన్నట్లు అన్ని ఆధారాలున్నాయని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాళ్లను అరెస్ట్ చేయకుండా కాపాడుతున్నారు. కేసీఆర్ సైతం ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దలతో డీల్ మాట్లాడుకుని రావడంతోనే ఆ కేసులన్నీ నీరుగారిపోతున్నాయి.
రేవంత్ రెడ్డిని ఆనాడు కేసీఆర్ జైలుకు పంపారు. బిడ్డ పెండ్లిరోజు అరెస్ట్ చేసి లోపలేశారు. మరి కేసీఆర్ కుటుంబం పెద్ద ఎత్తున స్కాములు చేసినా ఎందుకు అరెస్ట్ చేయడం లేదు. రేవంత్ రెడ్డికి చీము, నెత్తురు, పౌరుషం చచ్చిపోయిందా? తెలంగాణలో బలపడుతున్న బీజేపీని అణిచివేయడానికి బీఆర్ఎస్ తో చేతులు కలపడం సిగ్గు చేటు.
14 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలను నట్టేట ముంచారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నరు. నెలానెలా రూ.4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నరు. 14 నెలలుగా





రూ.56 వేల బాకీ పడ్డారు. రుణమాఫీ సగం మందికి ఇవ్వనేలేదు. రైతు భరోసా అతీగతీ లేదు.
ప్రజల కోసం కొట్లాడింది బీజేపీ. టీచర్ల కోసం లాఠీదెబ్బలు తిన్నది బీజేపీ. నిరుద్యోగుల కోసం రక్తం చిందించి కాళ్లు చేతులు విరగ్గొట్టుకుంది బీజేపీ. నేను ప్రజల పక్షాన కొట్లాడుతుంటే నాపై హిందీ పేపర్ లీకేజీ కేసు పెట్టి అర్ధరాత్రి అరెస్ట్ చేసి జైలుకు పంపారు. వడ్ల కొనుగోలు విషయంలో రైతుల బాధలను తెలుసుకునేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా పర్యటనకు వెళితే... బీఆర్ఎస్ లుచ్చా నా కొడుకులు రాళ్ల దాడి చేసి భయపెట్టాలని చూశారు. తుంగతుర్తి సమీపంలో మేం ఉన్న ఫంక్షన్ హాలు వద్ద పెట్రోలు, కిరోసిన్ పోసి సజీవ దహనం చేయాలని చూశారు. అయినా భయపడకుండా తెగించి కొట్లాడినం...
ప్రజల కోసం పోరాడిన బీజేపీని కాదని, ఏనాడూ ఒక్క ఉద్యమం కూడా చేయని కాంగ్రెస్ కు ఓటేయడం వల్ల ఏం ఒరిగిందో ప్రజలు ఆలోచించాలి. కాంగ్రెస్ మోసాలతో అల్లాడుతున్న ప్రజల బాధలను, బీజేపీ కార్యకర్తల పోరాటాలను ఒక్కసారి గుర్తు చేసుకోండి. ఆసరా పెన్షన్ల పెంపు లేదు. రైతు భరోసా లేదు. రుణమాఫీ అరకొరే చేశారు. 2 లక్షల ఉద్యోగాల భర్తీ లేదు. టీచర్ల సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నయ్. విద్యా వ్యవస్థ అస్తవ్యస్తమైంది. చాక్ పీసులు కొనడానికి కూడా డబ్బుల్లేవ్. ఆఖరిరి ఉద్యోగులు రిటైర్డ్ అయితే బెన్ ఫిట్స్ ఇవ్వకుండా వేధిస్తోంది. గతేడాది 8 వేల మంది రిటైర్డ్ అయ్యారు. ఈ ఏడాది మరో 10 వేల మంది రిటైర్డ్ కాబోతున్నరు. బెన్ ఫిట్స్ చెల్లించాలంటే 11 వేల కోట్ల రూపాయలు కావాలి. పైసల్లేవంటున్నరు. డబ్బులిచ్చే పరిస్థితి లేక ఉద్యోగుల వయోపరిమితిని 65 ఏళ్లు చేయబోతున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే... ఆయా సమస్యలపై ముందుండి పోరాడే బాధ్యత మేం తీసుకుంటాం...
నేను సూటిగా అడుగుతున్నా. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటేస్తే 14 నెలల పాలనలో మీకు ఏమిచ్చింది? 6 గ్యారంటీలను అమలు చేయలేదు. కొత్త రేషన్ కార్డు లేదు. ఒక్క ఇల్లు ఇయ్యలే. ఒక్క కొత్త పెన్షన్ ఇయ్యలే. ఒక్క సమస్యను పరిష్కరించలేదు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోవాలని సొంత పార్టీ నేతలే భావిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్, టీచర్ ఓటర్లను వేడుకుంటున్నా. కాంగ్రెస్ మోసాలకు బుద్ధి చెప్పాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులను ఓడించాలని కోరుతున్నా.

# యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ స్వర్ణ గోపురాన్ని భక్తులకు అంకితం చేసిన రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)
ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు, వామనామలై పీఠాధిపతి సూచనల మేరకు సీఎం రేవంత్ రెడ్డి దంపతులు స్వర్ణమయ పంచతల విమాన గోపురం వద్ద ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు..
మామూలు గోపురం కాదు:
స్వర్ణ విమాన గోపురం ఎత్తు 50.5 అడుగులు. దీనికి పూర్తిగా బంగారంతో తాపడం చేశారు. ఇందుకు 68 కేజీల బంగారాన్ని వాడారు. ఇందుకు రూ.3.90 కోట్లు ఖర్చు అయ్యింది. అలాగే.. గోల్డ్ ప్లేట్ తయారీ, ఏర్పాటు కోసం మరో రూ.8 కోట్లు అయిపోయాయి. చెన్నైకి చెందిన మెసర్స్ స్మార్ట్ క్రియేషన్స్ కంపెనీ ఈ పని చేసింది. యాదగిరిగుట్ట ఆలయాన్ని నిర్మించింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమే. కానీ.. బంగారు విమాన గోపురాన్ని అప్పటికి ఏర్పాటు చెయ్యలేదు. 2021 నాటికి గోపురానికి తాపడం చెయ్యడానికి 125 కేజీల బంగారం అవసరం అని అప్పటి ప్రభుత్వం అనుకుంది. కానీ ఈ అంచనాలు దాదాపు డబుల్ ఉన్నట్లైంది. ఇప్పుడు 68 కేజీలతోనే తాపడం పూర్తైంది. ఏది ఏమైనా ఈ బంగారు గోపురం అయ్యే వరకూ.. భక్తుల్లో కొంత అసంతృప్తి అలాగే ఉండిపోయింది. ఇప్పుడు స్వర్ణ గోపురం కారణంగా..



యాదగిరి గుట్టను చూస్తే.. తిరుమల శ్రీవారి ఆలయాన్ని చూసినట్లే ఉంది అంటున్నారు. గత ప్రభుత్వం మొదలుపెట్టిన పనులను చకచకా పూర్తి చెయ్యడంలో కాంగ్రెస్ ప్రభుత్వం జోరుగానే ఉంటోంది. మార్చి 1 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు యాదగిరి గుట్టలో జరుగుతాయి. ఆలోపే ఈ స్వర్ణ గోపురం పనులు పూర్తవ్వడం మంచి పరిణామం. అందువల్ల ఇకపై ఈ ఆలయానికి వెళ్లేవారికి.. సరికొత్త ఆధ్యాత్మిక అనుభూతి కలగడం ఖాయం

# విరాట్ అజేయ సెంచరీ.. పాకిస్తాన్‌పై భారత్ ఘన విజయం..

(మొదటి పేజీ తరువాయి..)
దాదాపుగా వైదొలిగినట్లే.
దుబాయి వేదికగా జరిగిన మ్యాచ్‌లో తొలుత పాకిస్తాన్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌట్ అయింది. పాకిస్తాన్ ఇన్నింగ్స్‌ను బాబర్ ఆజం, ఇమామ్ ఉల్ హక్ తొలి వికెట్‌కు 41 పరుగులు జోడించారు. ఈ జోడిని హార్దిక్ పాండ్యా విడగొట్టాడు. పాండ్యా బౌలింగ్‌లో బాబర్ వికెట్ కీపర్ రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. 26 బంతుల్లో ఐదు ఫోర్ల సహాయంతో 23 పరుగులు చేసి బాబర్ అవుట్ అయ్యాడు. ఆ తర్వాత ఇమామ్ ఉల్ హక్ రన్ అవుట్ అయ్యాడు. 26 బంతుల్లో 10 పరుగులు మాత్రమే చేశాడు. 47 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన పాకిస్తాన్ ఇన్నింగ్స్‌ను సౌద్ షకీల్, కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. ఇద్దరూ మూడో వికెట్‌కు 104 పరుగులు జోడించారు. షకీల్ తన వన్డే కెరీర్‌లో నాల్గో అర్ధ సెంచరీ సాధించాడు. ఈ భాగస్వామ్యాన్ని అక్షర్ పటేల్ బ్రేక్ చేశాడు. రిజ్వాన్‌ను అక్షర్ క్లీన్ బౌల్డ్ చేశాడు. 77 బంతుల్లో మూడు ఫోర్లతో 46 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఆ తర్వాత పాకిస్తాన్ వరుస వికెట్లు కోల్పోయింది. కొద్దిసేపటికే షకీల్ 76 బంతుల్లో ఐదు ఫోర్లతో 62 పరుగులు చేసిన హార్దిక్ బౌలింగ్‌లో పెవిలియన్‌కు చేరాడు. తైబ్ తాహిర్ (4), సల్మాన్ అలీ ఆఘా (19) పరుగులు చేసి అవుట్ అయ్యారు. ఆ తర్వాత షాహిద్ ఆఫ్రిది డకౌట్ కాగా.. నషీమ్ షా 14, హరీస్ రవుఫ్ 8 పరుగులు చేసి అవుట్ అయ్యారు. కుల్దీప్ మూడు వికెట్లు, హార్దిక్ పాండ్యాకు మూడు, హర్షిత్ రాణా, అక్షర్, జడేజా తలో వికెట్ దక్కింది.
ధాటిగా టీమిండియా బ్యాటింగ్..
ఇక 242 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా 42.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది. కెప్టెన్ రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించగా.. ఆది నుంచే రోహిత్ శర్మ పాక్ బౌలింగ్‌పై ఎదురుదాడి చేశాడు. వరుస ఫోర్లు, సిక్సర్లలతో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో షాహిన్ ఆఫ్రిది వేసిన ఫుల్ లెన్త్ బాల్‌కు క్లీన్ బౌల్డ్ అయ్యాడు. రోహిత్ 15 బంతుల్లో మూడు ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 20 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ఆ తర్వాత శుభ్‌మన్ గిల్‌తో కలిసి విరాట్ కోహ్లీ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. 52 బంతుల్లో ఏడు ఫోర్ల సహాయంతో 46 పరుగులు చేసిన గిల్



అవుట్ అయ్యాడు. రెండో వికెట్‌కు 69 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. గిల్ అవుట్ అయ్యాక బ్యాటింగ్‌కు వచ్చిన శ్రేయాస్ అయ్యర్ విరాట్‌తో కలిసి స్కోర్ బోర్డును పరుగులెత్తించాడు. ఈ క్రమంలోనూ విరాట్, అయ్యర్ ఇద్దరూ హాఫ్ సెంచరీలు పూర్తి చేశారు. ఇద్దరూ మూడో వికెట్‌కు 104 పరుగులు జోడించారు. 67 బంతుల్లో ఐదు ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 56 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. హార్దిక్ పాండ్యా (8), అక్షర్ పటేల్ (3నాటౌట్)తో కలిసి టీమిండియాను గెలుపు తీరాలకు చేర్చాడు. పాక్ బౌలర్లలో షాహిన్ ఆఫ్రిదికి రెండు, అబ్రార్, ఖుష్దిల్ షాకు చెరో వికెట్ దక్కాయి.
వన్డేల్లో విరాట్ 51వ సెంచరీ..
వన్డేల్లో విరాట్ కోహ్లీ 51వ సెంచరీని నమోదు చేశాడు. 111 బంతుల్లో 100 పరుగులు చేసిన తర్వాత అతను నాటౌట్‌గా నిలిచాడు. అయితే, ఒక దశలో పాకిస్తాన్ విరాట్ సెంచరీ చేయకుండా ఉండటానికి కుట్ర చేసినట్లుగా అనిపించింది. షాహిన్ ఆఫ్రిది పదేపదే వైడ్లు వేయడంతో సెంచరీని అడ్డుకునేందుకు ప్రయత్నించినట్లుగా అంతా భావించారు. 43వ ఓవర్‌లో భారత్ గెలిచేందుకు నాలుగు పరుగులు అవసరం కాగా.. కోహ్లీ సెంచరీ చేసేందుకు ఐదు పరుగులు అవసరం. 43వ ఓవర్ మొదటి బంతికి కోహ్లీ ఒక పరుగు తీశాడు. అక్షర్ ఆ తర్వాత బంతికి ఒక పరుగు తీయగా.. మూడో బంతిని విరాట్ ఫోర్‌గా మలిచి సెంచరీని పూర్తి చేసుకోగా.. టీమిండియా ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. విరాట్ కోహ్లీ వన్డేల్లో 14వేల పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. వన్డేల్లో వేగంగా 14వేల పరుగులు చేసిన క్రికెటర్‌గా ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. కోహ్లీ 287 వన్డే ఇన్నింగ్స్‌లో 14వేలు పూర్తి చేసి.. టీమిండియా దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ రికార్డును అధిగమించాడు. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా పాకిస్తాన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 15 పరుగుల వ్యక్తిగత స్కోర్ చేసి.. ఈ మైలురాయిని అందుకున్నాడు. హారిస్ రవూఫ్ బోలింగ్‌లో ఫోర్ కొట్టిన విరాట్.. టీమిండియా మాజీ ప్లేయర్ సచిన్, శ్రీలంక ఆటగాడు కుమార సంగక్కరను అధిగమించాడు.
టోర్నీ నుంచి దాదాపుగా పాక్ అవుట్..
చాంపియన్స్ ట్రోఫీలో ఆతిథ్య జట్టు పాకిస్తాన్ ఆశలు అడియాశలయ్యాయి. ఈ మ్యాచ్‌లో ఎలాగైనా విజయం సాధించి.. రేసులో ఉండాలని భావించిన పాకిస్తాన్‌కు నిరాశే ఎదురైంది. టీమిండియాపై పరాజయంతో టోర్నీపై ఆశలు గల్లంతయ్యాయి. డిపెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన ఆ దేశానికి తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై ఘోర పరాజయం పాలైంది. టోర్నీలో నిలువాలంటే.. టీమిండియాపై తప్పనిసరిగా సరిగా గెలువాల్సిన పరిస్థితి. ఈ మ్యాచ్‌లో విజయంతో టీమిండియా సెమీస్‌కు చేరువైంది. అదే సమయంలో, పాకిస్తాన్ జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి దాదాపుగా నిష్క్రమించింది. లేదంటే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. గ్రూప్-ఏలో పాయింట్ల పట్టికలో నాలుగు పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నది. పాకిస్తాన్ నాలుగో స్థానంలో ఉన్నది. ఆడిన రెండు మ్యాచుల్లోనూ ఘోర పరాజయం పాలైంది. పాకిస్తాన్ ఈ నెల 27న బంగ్లాదేశ్‌తో తలపడనున్నది. టీమిండియా మూడో మ్యాచ్‌ను మార్చి 2న న్యూజిలాండ్‌తో ఆడుతుంది.

# ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండండి.

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 23**
ప్రజా ప్రభుత్వానికి పట్టభద్రులు అండగా ఉండాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కోరారు. ఆదివారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల గురించి దిశా నిర్దేశం చేసి పట్టభద్రులంతా అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు, పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో ముందుకు పోతుందన్నారు. రానున్న రోజుల్లో నిరుద్యోగులకు అనేక ఉద్యోగాల కల్పనకు ప్రత్యేక ప్రణాళికను సీఎం రేవంత్ సిద్ధం చేస్తున్నారన్నారు. గడిచిన ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని అన్నారు. పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టభద్రులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయండి

- కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపు
- మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 23**
మంచిర్యాల పట్టణంలోని తన నివాసంలో ప్రాతికేయుల సమావేశం నిర్వహించిన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేపు జరగబోయే పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన సభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్- కరీంనగర్ -మెదక్ -నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా,, వూట్కూరి నరేందర్ రెడ్డి, మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజ సేవకులకు మద్దతివ్వండి

వాటిని పరిష్కరించే దిశగా అభ్యర్థులు కృషి చేసే అవకాశం ఉందని ఆయన అన్నారు ఇతర పార్టీలు బలపరిచిన అభ్యర్థులు ఎలాంటి వారు మీకు తెలుసని ఆదిలాబాద్ ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు దేశం మొత్తంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపే మొగ్గుచూపి భారీ మెజార్టీతో గెలిపిస్తున్నారని ఆయన అన్నారు మహారాష్ట్ర ఢిల్లీలో సైతం భాజపా జెండా ఎగురవేసిందని ఆయన గుర్తు చేశారు పట్టభద్రులు ఉపాధ్యాయులైన మేధావులు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు నిండు మనసుతో శాసనమండలి అభ్యర్థులను కూడా బలపరిస్తే అదిలాబాద్ ఘనత మరోసారి చరిత్ర పుటల్లోకి ఎక్కుతుందన్నారు

# హుస్నాబాద్ నియోజకవర్గంలో భారీ మెజారిటీ సాధించాలి

జయరాజ్ ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు,గ్రామాల వారిగా పట్టభద్రుల ఓట్లు ఎన్ని సాధిస్తారు.ఎలా వారిని ఓటు వేయించాలి తదితర వాటిపై అవగాహన కల్పించిన ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్ తదితరులు ,ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎంఎల్ సి పట్ట భద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నరేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలన్నారు,ఏ ఒక్క ఓటు మిస్ కావద్దు.అన్ని మన అభ్యర్థి కి పడాలన్నారు,అందరూ కష్టపడాలి , వాళ్లందరినీ వ్యక్తిగతంగా కలవండి ఒక్కొక్క ఎంపీటీసీ వారిగా ఓట్లు చేస్తే 40 వచ్చాయని చెప్పారు,పార్లమెంట్ ఎన్నికల్లో హుస్నాబాద్ నుంచి మంచి మెజారిటీ వచ్చింది.ఇప్పుడు పట్టభద్రుల ఎన్నికల్లో మన నియోజకవర్గం నుండి మంచి మెజారిటీ రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు, అలాగే హుస్నాబాద్ నియోజక వర్గం ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు,రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు. అయిన ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామనీ మంత్రి తెలిపారు,పట్టభద్రులు ఎవరెవరు అనేది స్థానికంగా మీ అందరికీ తెలుసు,ప్రతి ఒక్కరి ఓటు మనకు తెచ్చుకోవాలి.పొరపాటున ఆ ఓటు వేరే పార్టీకి పడితే ఆ గ్రామంలో మనం నష్టపోతామన్నారు,55 వేల ఉద్యోగాలు ఇచ్చాం.బీఆర్ ఎస్ అమలు చేసిన పథకాలు కొనసాగిస్తూనే కొత్త కార్యక్రమాలు అమలు చేస్తున్నామనీ మంత్రి తెలిపారు,మీ అందరి సహకారంతో 92 మంది మాజీ ఎంపీటీసీ లకు ఇంచార్జి లుగా నియామకం,ఈ ఎన్నికలు మధ్యాహ్నం 3 వరకే ఉంటుంది,మన అభ్యర్థి సీరియల్ నెంబర్ 2.ఆయన పక్కన 1 నెంబర్ వేయాలి,పార్లమెంట్ ఎన్నికల్లో ఎలా కష్టపడి పని చేశారో ఇప్పుడు పట్టభద్రుల ఎన్నికల్లో కూడా అందరూ కష్టపడాలని మంత్రి పొన్నం కోరారు,అందరినీ సమన్వయం చేసుకుంటూ పని చేయాలి,అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలవాల్సిందే.హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురాల్సిందే అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు,